RNI No - APTEL/2022/81596

janodaya

# జనోదయ

కరీంనగర్ ఆదివారం 21.12. 2025 సంపుటి : 03 సంచిక : 20 పేజీలు : 08 వెల: రూ.5

తెలుగు దినపత్రిక

Karimnagar Sunday 21.12.2025 Volume:03 Issue 20 Pages 08 Cost 5/

## బుగ్గ అడవుల్లోకి మళ్లీ పెద్దపులి



8

# ఇక జనంలోకి పెద్దసార్

## భారీ బహిరంగ సభలు

- నేటి కేసీఆర్ సమావేశంలో నిర్ణయం
- కేటీఆర్ కీలక ప్రకటన



రేవంత్‌ని ఫుట్‌బాల్ ఆడుకుంటా
ఆయనమాదిరి నేను చిల్లర
రాజకీయాలు చేయ

వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నేను సక్సెస్

వచ్చేది బీఆర్ఎస్ సర్కారే

రేవంత్ ఒక కాలు కాంగ్రెస్‌లో
మరో కాలు బీజేపీలో

5



## పరీక్షలకు వార్షిక జాబ్ క్యాలెండర్ తప్పనిసరి

### డిప్యూటీ సీఎం భట్టి..



**హైదరాబాద్:** పబ్లిక్ సర్వీస్ కమిషను దేశ పరిపాలనా వ్యవస్థకు వెన్నెముకలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. న్యాయమైన, పారదర్శక నియామకాల ద్వారానే ప్రజాసేవలో ప్రతిభకు స్థానం ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఏర్పాటు చేసిన 26వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పరీక్షలకు వార్షిక జాబ్ క్యాలెండర్ తప్పనిసరని అన్నారు. ఉద్యోగ నియామకాల జాప్యం యువత భవిష్యత్తును దెబ్బ తీస్తాయని.. ముందస్తు ప్రణాళి కతోనే వారిలో విశ్వాసం పెరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ పీఎస్సీ విజయవంతంగా జాబ్ క్యాలెండర్ అమలు చేస్తోందని చెప్తూ కమిషన్ ఛైర్మన్, సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందించారు. పారదర్శకతే పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ప్రాణమని.. ప్రశ్నాపత్రాల తయారీ నుంచి తుది ఎంపిక వరకూ ప్రతి దశ స్పష్టంగా ఉండాలన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజ్‌లు ప్రజా సేవ విలువలకు విరుద్ధమని.. వాటిని కట్టడి చేసేందుకు ఆధునిక భద్రతా వ్యవస్థలు, నైతిక శిక్షణ అవసరమని సూచించారు.

# ఉపాధి హామీపై బుల్డోజర్..

రైతుల ప్రయోజనాలపై మోదీ దాడి

నల్లచట్టానికి వ్యతిరేకంగా పోరాటం

సోనియాగాంధీ ఫైర్



9

**ఉపాధి హామీ పథకమైన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ తీవ్ర ఆక్షేపణ తెలిపారు. ఉపాధి హామీ పథకంపై బుల్డోజర్ నడిపారని ఆరోపించారు. ఎంజీఎన్ఆర్ఈజీఏ స్థానే కేంద్రం తీసుకు వచ్చిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ జీవికా మిషన్ (గ్రామీణ్) (వీబీ-జి రామ్ జి)బిల్లుకు ఇటీవల పార్లమెంటు శీతాకాల సమావే శాల్లో ఆమోదం లభించింది.దీనిపై సోనియాగాంధీ తొలిసారి స్పందించారు.**

## చొరబాటుదారుల ఏరివేతకే ఎస్ఐఆర్

### కాంగ్రెస్‌పై మోదీ ఫైర్



**గువాహటి:** ఎన్నికల ప్రక్రియలో చొరబాటుదారులను దూరంగా ఉంచేందుకే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను ఎన్నికల కమిషన్ చేపట్టిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. అయితే చొరబాటుదారులను కాపాడేందుకు కొందరు ద్రోహులు ప్రయత్నిస్తున్నారని తప్పుపట్టారు. చొరబాట్లను నిలిపివేసేందుకు కేంద్రం కఠిన చర్యలు తీసుకుంటోందని చెప్పారు. అసోంలోని గువాహటిలో శనివారంనాడు జరిగిన కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ, అసోం, ఈశాన్య రాష్ట్రాలకు దశాబ్దాలుగా కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ చేసిన తప్పిదాలను తాను సరిదిద్దుతున్నానని చెప్పారు.

## పొట్టి ప్రపంచ కప్

# భారత జట్టు ఇదే

గిల్ ఔట్
ఈశాన్ ఎంట్రీ

- టీ20 ప్రపంచ కప్ జట్టును ప్రకటించిన బీసీసీఐ

వికెట్ కీపర్‌గా సంజూ శాంసన్

వైస్ కెప్టెన్‌గా అక్షర్ పటేల్

అభిషేక్ శర్మతో జతగా ఇన్నింగ్స్‌ను ప్రారంభించనున్న సంజూ శాంసన్




ఫిబ్రవరి 7 నుంచి
మార్చి 8 వరకు
టీ20 ప్రపంచకప్




3

టీ20 ప్రపం చకప్‌లో సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీమిండియా డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలో దిగనున్నది. ఈ సారి టైటిల్‌ను నిలబెట్టు కోవాలని భారత జట్టు భావిస్తున్నది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని జాతీయ సెలక్షన్ కమిటీ శనివారం టీ20 ప్రపంచ టోర్నమెంట్ కోసం 15 మంది సభ్యుల జట్టును ప్రకటించింది.

# దొంగ మల్లన్న హుండీ లెక్కింపులో విచిత్ర ఘటన

**జనోదయ, జగిత్యాల ప్రతినిధి, డిసెంబర్ 20**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట గ్రామంలో దొంగ మల్లన్న షష్టి ఏడు వారాల జాతర బుధవారంతో ముగియగా. శనివారం రోజున ఆలయ అధికారులు హుండీ లెక్కింపు ప్రక్రియను ప్రారంభించారు. ఈ క్రమంలో ఇదే మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీ చేసిన ముధాం గౌతమి, మూడవ వార్డు సభ్యుడిగా పోటీ చేసిన బంగుడపు రవీందర్‌ల నమూనా బ్యాలెట్ పేపర్లు హుండీ లెక్కింపు సందర్భంగా బయటపడ్డాయి. అయితే హుండీలో వేసిన నమూనా బ్యాలెట్‌లో ఉన్న అభ్యర్థులు ఇద్దరు ఎన్నికల్లో విజయం సాధించడంతో దేవుడి అనుగ్రహంతోనే వారు గెలిచారని కొందరు అంటుండగా .. బ్యాలెట్ పేపర్లు హుండీలో వేయడం ఏంటని మరికొందరు ఆశ్చర్యపోతున్నారు. ఏది ఏమైనా ఓటరు దేవుళ్ళను ప్రసన్నం చేసుకోవడంతో పాటుగా దేవుడిని కూడా ప్రసన్నం చేసుకున్నారని పలువురు గుసగుసలాడుతున్నారు.




# వీధి కుక్కల నుండి మా కాలనీవాసులను కాపాడండి



**జనోదయ, మెట్‌పల్లి, డిసెంబర్ 20:**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని చైతన్యనగర్ 18వ వార్డులో వీధి కుక్కల బెడదతో ఆ కాలనీ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నామని వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా చిన్న పిల్లలని స్కూల్ టైంలో స్కూల్‌కి పంపించేటప్పుడు, తిరిగి ఇంటికి తీసుకు వచ్చేటప్పుడు ఈ కుక్కల బెడదతో తట్టుకోలేకపోతున్నామని, ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కుక్కల బారిన పడకుండా చైతన్య నగర్ కాలనీ వాసులను, స్కూల్ పిల్లలను వీధి కుక్కల భారీ నుండి కాపాడాలని వేడుకుంటున్నారు.

# పిడిఎస్‌యు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**జనోదయ,జైపూర్**

వరంగల్‌లో జనవరి 5, 6, 7 తేదీలలో జరిగే పిడి ఎస్‌యు 23వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోస్టర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు పి.సికిందర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జూనియర్ కాలేజీలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. జైపూర్ జూనియర్ కాలేజీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని అన్నారు. కళాశాల చుట్టూ ప్రహరీ గోడ లేనందున అసంఘిక కార్యక్రమాలు చోటు చేసుకోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి జూనియర్ కాలేజీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రామ్, ముకేశ్,రాంచరణ్ తేజ్, పూజ, వర్షిణి, సింధూజ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అందుగులపేట సర్పంచ్‌కు ఘన సన్మానం



**జనోదయ, మందమర్రి డిసెంబర్ 20:**

మండలంలోని అందుగులపేట గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన ముత్యం రమ – రాజేష్‌లను విహెచ్పిఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి గ్రామాభివృద్ధికి పాటు పడాలని కోరారు. అనంతరం సర్పంచ్ రమ మాట్లాడుతూ ప్రజలు తనపై నమ్మకంతో సర్పంచ్‌గా గెలిపించారని గ్రామస్తుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కదారి జీవన్ కుమార్, గ్రామ కాంగ్రెస్ నాయకులు ముత్యం రాజేష్, విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు ఇందూరు రమేష్, బొద్దుల బుచ్చిరాజంలు పాల్గొన్నారు.

# విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి క్రీడలు దోహదం

**సెంట్ పాల్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ మేరీ**

**జనోదయ,సిద్దిపేట,డిసెంబర్20:**





సిద్దిపేట జిల్లా స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్ ట్రయల్స్ శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని సెంట్ పాల్స్ హై స్కూల్ మైదానంలో ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సెంట్ పాల్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ మేరీ మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. క్రీడలు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొంటూ క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా సాఫ్ట్‌బాల్ సంఘం అధ్యక్షులు నేతి కైలాసం మాట్లాడుతూ, సాఫ్ట్‌బాల్ క్రీడ విద్యార్థులలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ మరియు జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తుందని అన్నారు. జిల్లాలో సాఫ్ట్‌బాల్ క్రీడ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, వారు రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ నెల 24 నుండి 29 వరకు మెదక్ జిల్లా మనోహరాబాద్ గ్రామంలో నిర్వహించనున్న సబ్ జూనియర్ బాలికల మరియు బాలుర రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్‌బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి రేణుక, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేష్, సతీష్, రాజకుమార్ పాల్గొన్నారు.



జనోదయ



# పొట్టి ప్రపంచ కప్ భారత జట్టు ఇదే

## గిల్ ఔట్ ఈశాన్ ఎంట్రీ

○ టీ20 ప్రపంచ కప్ జట్టును ప్రకటించిన బీసీసీఐ

వికెట్ కీపర్‌గా సంజూ శాంసన్

వైస్ కెప్టెన్‌గా అక్షర్ పటేల్

అభిషేక్ శర్మతో జతగా ఇన్నింగ్స్‌ను ప్రారంభించనున్న సంజూ శాంసన్



ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు టీ20 ప్రపంచకప్



### భారత జట్టు..

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), రింకూ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, ఇషాన్ కిషన్, వరుణ్ చక్రవర్తి.

వచ్చే ఏడాది భారత్-శ్రీలంక వేదికగా జరుగనున్న టీ20 ప్రపంచకప్‌లో సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీమిండియా డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలో దిగనున్నది. ఈ సారి టైటిల్‌ను నిలబెట్టుకోవాలని భారత జట్టు భావిస్తున్నది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని జాతీయ సెలక్షన్ కమిటీ శనివారం టీ20 ప్రపంచ టోర్నమెంట్ కోసం 15 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ప్రధాన కార్యాలయంలో జరిగిన సెలక్షన్ కమిటీ సమావేశంలో జట్టును ఎంపిక చేసింది. ఇదే జట్టు జనవరిలో న్యూజిలాండ్‌తో జరిగే టీ20 సిరీస్‌లో కూడా ఆడనుంది. రోహిత్ శర్మ కెప్టెన్సీలో భారత్ 2024లో దక్షిణాఫ్రికాను ఓడించి ట్రోఫీని గెలుచుకుంది. భారత్ తన టైటిల్‌ను నిలబెట్టుకోవాలనే సంకల్పంతో ఈ టోర్నమెంట్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నది. ఈ ఇది టోర్నమెంట్ 10వ ఎడిషన్. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటి వరకు ఏ జట్టు కూడా టైటిల్‌ను నిలబెట్టుకోలేకపోయాయి. సొంత గడ్డపై ఈ రికార్డును బద్దలు కొట్టాలని టీమిండియా కృతనిశ్చయంతో ఉన్నది. టీ20 ప్రపంచ కప్ కోసం భారత జట్టులో శుభ్‌మన్ గిల్ దూరమయ్యాడు. మొన్నటి వరకు వైస్ కెప్టెన్‌గా కొనసాగిన గిల్ స్థానంలో అక్షర్ పటేల్‌కు ఈ బాధ్యతలు అప్పగించారు. ఇటీవల ఫామ్ లేమితో గిల్ ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే.

ఇదిలా ఉండగా.. వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్ ఇషాన్ కిషన్, రింకు సింగ్ జట్టులోకి తిరిగి వచ్చారు. ఇషాన్ చివరిగా 2023 నవంబర్ 28న ఆస్ట్రేలియాపై భారత్ తరఫున చివరి మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత ఇషాన్ దక్షిణాఫ్రికా పర్యటనకు ఎంపికయ్యాడు. కానీ అక్కడ ఒక్క మ్యాచ్ కూడా ఆడే ఛాన్స్ రాలేదు. పర్యటన మధ్యలోనే ఇషాన్ తిరిగి స్వదేశానికి వచ్చాడు. దేశవాళీ క్రికెట్ కంటే ఐపీఎల్‌కు ప్రాధాన్యత ఇస్తున్నాడన్న విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలోనే జాతీయ జట్టులో చోటు కోల్పోయాడు. తాజాగా రెండేళ్ల తర్వాత జట్టులోకి తిరిగి వచ్చాడు. రింకు సింగ్ చివరిసారిగా ఆసియా కప్‌లో ఆడాడు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో మాత్రం చోటు దక్కలేదు. శుభ్‌మన్ గిల్ స్థానంలో అక్షర్ పటేల్‌ను టీ20 జట్టు వైస్ కెప్టెన్‌గా నియమించారు. అక్షర్ గతంలో కూడా టీ20ల్లో వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. వాస్తవానికి ఈ సారి ఎవరూ ఊహించని విధంగా ఇషాన్ కిషన్ జట్టులోకి తిరిగి వచ్చాడు. కిషన్ ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ఫైనల్‌లో 101 పరుగులు చేశాడు. టోర్నమెంట్ మొత్తం అద్భుతమైన బ్యాటింగ్‌తో అలరించాడు. ఇషాన్ చేరికతో జితేష్ శర్మ చోటు కోల్పోయాడు. సంజు శాంసన్ వికెట్ కీపర్‌గా వ్యవహరిస్తాడు. జట్టును ప్రకటించే సమయంలో అజిత్ అగార్కర్ మాట్లాడుతూ సంజు శాంసన్ వికెట్ కీపర్‌గా కొనసాగుతాడని తెలిపాడు. గిల్ జట్టులో లేకపోవడంతో అభిషేక్ శర్మతో కలిసి ఇన్నింగ్స్‌ను ప్రారంభించనున్నాడు. శాంసన్, అభిషేక్ ఓపెనింగ్ జోడీ అద్భుతంగా ఉంటుంది. గతంలో ఇద్దరు ఓపెనర్లుగా వచ్చి పరుగుల వరద పారించారు. దక్షిణాఫ్రికాతో జరిగిన ఐదవ టీ20లోనూ ఇదే దృశ్యం కనిపించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు టీ20 ప్రపంచకప్ జరుగనున్నది. భారత్-శ్రీలంక సంయుక్తంగా టీ20 ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇస్తున్నాయి. ఇప్పటికే ఐసీసీ వేదికలను ఖరారు చేసిన విషయం తెలిసిందే. టీమిండియా టీ20 ప్రపంచకప్‌లో తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న ముంబయిలో యూఎస్ఏతో ఆడుతుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 12న నమీబియాతో ఢిల్లీలో ఆడుతుంది. ఫిబ్రవరి 15న కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడుతుంది.

అనంతరం ఫిబ్రవరి 18న అహ్మదాబాద్‌లోని భారీ నరేంద్ర మోదీ స్టేడియంలో నెదర్లాండ్స్‌తో చివరి గ్రూప్ మ్యాచ్ ఆడుతుంది.

**టీ20 ప్రపంచకప్‌లో సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీమిండియా డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలో దిగనున్నది. ఈ సారి టైటిల్‌ను నిలబెట్టుకోవాలని భారత జట్టు భావిస్తున్నది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని జాతీయ సెలక్షన్ కమిటీ శనివారం టీ20 ప్రపంచ టోర్నమెంట్ కోసం 15 మంది సభ్యుల జట్టును ప్రకటించింది.**




## భగవద్గీత చదివి ఒత్తిడి, కష్టాలను అధిగమించా



దేశవాళీలో విధ్వంసక ఆటతో సెలెక్టర్లకు సవాల్ విసిరిన ఇషాన్ కిషన్ మళ్లీ నీలిరంగు జెర్సీ వేసుకోనున్నాడు. ఇటీవలే ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో జార్కండ్‌ను తొలిసారి ఛాంపియన్‌గా నిలిపిన ఇషాన్ అనుకున్నట్టే ప్రపంచకప్ బెర్తు దక్కించుకున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో స్వదేశంలో జరుగబోయే టీ20 ప్రపంచకప్ స్క్వాడ్‌కు తనను ఎంపిక చేయడంపై ఇషాన్ స్పందించాడు. ఈ లెఫ్ట్ హ్యాండర్ శనివారం ఏఎన్ఐతో మాట్లాడుతూ తనకు చాలా సంతోషంగా ఉందని అన్నాడు. భగవద్గీత చదవడం ద్వారా ఒత్తిడి, కష్టాలను అధిగమించానని చెప్పాడీ హిట్టర్. న్యూజిలాండ్‌తో ఐదు టీ20 సిరీస్‌తో పాటు ప్రపంచ కప్ కోసం ఎంపిక చేసిన 15మంది స్క్వాడ్‌లో ఇషాన్‌కు చోటు లభించింది. దేశవాళీలో మెరుపు ఇన్నింగ్స్‌లతో అవకాశం దక్కించుకున్నాడు. దాంతో.. రెండేళ్ల క్రితం చివరి టీ20 ఆడిన ఇషాన్ కిషన్‌ను మళ్లీ బ్లూ జెర్సీలో చూసే రోజులొచ్చేశాయి. టాపార్డర్‌లో రెండో వికెట్ కీపర్ ఉండాలనే ఉద్దేశంతోనే ఇషాన్‌కు చోటిచ్చామని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వెల్లడించాడు. దాంతో.. ఈ చిచ్చరపిడుగు ప్రపంచకప్ స్క్వాడ్‌లోకి వచ్చాడు. ఈ సందర్భంగా ఎన్ఐఏ భారత స్టార్‌ను పలకరించింది. చాలా సంతోషంగా ఉంది. దేశవాళీలో నా టీమ్ జార్ఖండ్ తొలిసారి సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ గెలుపొందడం పట్ల కూడా చాలా సంతోషంగా ఉంది. ప్రతిఒక్కరూ చాలా బాగా ఆడారు అని ఇషాన్ తెలిపాడు.

# జర్నలిస్ట్‌కు రాజ్యాంగం ప్రతిని బహుకరించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు

**జనోదయ, మందమర్రి డిసెంబర్ 20:** పట్టణానికి చెందిన జర్నలిస్ట్ చాట్లపల్లి అనిల్ భగత్‌కు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ. ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్ కుమార్ భారత రాజ్యాంగం ఇంగ్లీష్ అనువాద ప్రతిని బహుకరించారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్యాంగ ప్రతిని అందచేశారు. ఈ సందర్భంగా రేణుకుంట్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతు భగత్ సింగ్ యువజన సంఘం పేరిట అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ జర్నలిస్ట్‌గా బాధ్యతలు నిర్వహిస్తూన అనిల్ చిన్న వయసులోనే స్వచ్ఛంద సేవకుడిగా, రాష్ట్ర ఉత్తమ జర్నలిస్ట్‌గా, అనేక అవార్డుల అందుకోవడంతో పాటు అనేక కష్ట నష్టాలు చవిచూస్తున్నారని అన్నారు. పేదరికంలో మగ్గిపోతున్న ప్రజల సమస్యలే తన సమస్యగా భావిస్తూ ప్రజల కోసం పరితపించే అనిల్ భగత్ వార్తలకు ప్రజల నుండి అధి కారులు ప్రజాప్రతినిధుల వరకు అనేక మంది అభిమానులు ఉన్నారన్నారు. ఆర్టికల్ 19 ప్రకారం ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్, ఫ్రీడ మ్ ఆఫ్ ఎక్స్ ప్రెషన్ గురించి గళమెత్తె పత్రికా విలేకరులకు రాజ్యాంగం పట్ల సంపూర్ణ అవ గాహన కలిగి ఉండాలని ఆది వారికి, వారి వృత్తికి మాత్రమే కాకుండా ఈ సమాజానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. అనంతరం జర్నలిస్ట్ అనిల్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతిని తనకు బ హుకరించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.



రైతులు ఫర్టిలైజర్ బుకింగ్ ఆప్‌పై

# అవగాహన పెంచుకోవాలి

మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి



**జనోదయ, మందమర్రి డిసెంబర్ 20:**

మండలంలోని రైతులు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ పై అవగాహన పెంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి కోరారు. మండలంలోని సండ్రోన్ పల్లి రైతు వేదికలో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడారు.గూగుల్ ప్లే స్టోర్ నందు ఈ యాప్ అందుబాటులో ఉందని, fertilizer booking app అని సెర్చ్ చేసి, డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. రైతులు స్వయంగా, అతి సులువుగా తమ ఫోన్ నెంబరు,ఓటీపీని ఎంటర్ చేసి పట్టా పాస్ పుస్తకం సంఖ్యను నమోదు చేసి వచ్చిన ఓటీపీ ఆధారంగా బుకింగ్ ఐడి బుక్ ద్వారా యూరియాను పొందవచ్చన్నారు.యూరియా బుకింగ్ యాప్ లో మీ మొబైల్ నంబర్ ఉపయోగించి రైతులు యూరియా బుకింగ్ అప్లికేషన్లో సులభంగా లాగిన్ అయి,జిల్లాలోని రిటైలర్ల వారీగా అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల స్టాకు తెలుసుకోవచ్చన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులు యూరియా బస్తాలను ఇబ్బంది లేకుండా కొనుగోలు చెసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, సైండ్ల కనకరాజు, రైతులు పాల్గొన్నారు.

# శిశుమందిర్ రోడ్డులో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

**60 ఫీట్లకు తగ్గేది లేదన్న కమిషనర్**

**40 ఫీట్లకు కుదించాలని నిర్వాసితుల డిమాండ్**

**జనోదయ, బెల్లంపల్లి, డిసెంబర్ 20 :** బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ రోడ్‌లో శనివారం మున్సిపల్ అధికారులు రోడ్డు విస్తరణ పనులకు పూనుకున్నారు.ముందుగా రెండు వైపులా శ్రీ సరస్వతి శిశుమందిర్ ప్రారంభ ద్వారాలతో పాటు ప్రహారీ గోడను జెసిబితో మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. శ్రీ సరస్వతి శిశుమందిర్ రోడ్డు విస్తరణకు గాను అనుమతులు వచ్చాయని, అనుమతుల మేరకే 60 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం చుడుతున్నట్లు బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ స్థానికులకు తెలిపారు. దీంతో శిశు మందిర్ బస్తీ వాసులతోపాటు దుకాణాల వ్యాపారులు అందుకు సమ్మతించలేదు. మున్సిపల్ నిబంధనల మేరకు పాత బస్టాండ్ నుండి రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ప్రారంభం నుండి పనులను మొదలు పెట్టకుండా శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రవేశ ద్వారాలను జెసిబితోఎలా కూల్చివేస్తారని పాఠశాల పర్యవేక్షకులు పూదరి సత్యనారా యణతో పాటు నిర్వాసితులు కమిషనర్ రమేష్‌ను నిలదీశారు. రోడ్డు విస్తరణపనులకు తాము ఎప్పుడు వ్యతిరేకం కాదని, కానీ ఎలాంటి సమాచారం లేకుండా రోడ్డు విస్తరణ పేరుతో అధికారులు హంగామా చేస్తున్నారని వారు వాపోయారు. నివాసిత ప్రాంతాల్లో ప్రజల జీవనోపాధి కి విఘాతం ఏర్పడకుండా రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని అధికారులకు అనేక సార్లు మొరపెట్టుకున్న వారు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నివాస గృహాలు ఉన్న ప్రాంతంలో 60 ఫీట్ల విస్తరణ చేపట్టవద్దని బస్తీ వాసులు డిమాండ్ చేశారు. 40 ఫీట్లతో రోడ్డును విస్తరిస్తే మున్సిపల్ అధికారుల కు స్వచ్ఛందంగా సహకరిస్తామని చెప్పారు. అందుకు మున్సిపల్ కమిషనర్ రమేష్ స్పందించక పోవడంతో వారు రోడ్డు పనులను నిలిపివేయాలని కోరారు. 24 గంటలు అవకాశం ఇస్తున్నట్లు కమిషనర్ రమేష్ తెలిపారు. రోడ్డు విస్తరణ పనులకు అడ్డుపడితే పోలీసు బందోబస్తు మధ్య 60 ఫీట్ల విస్తరణతో పనులు చేపడతామని హెచ్చరించారు. రోడ్డు విస్తరణ పనులను పాత బస్టాండ్ నుండి ప్రారంభించాలని మధ్యలో మొదలుపెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని చెప్పడంతో అధికారులు అక్కడినుండి వెళ్లిపోయారు.



విస్తరణ పనులకు నిరసన మున్సిపల్ కమిషనర్‌తో వాదనకు దిగుతున్న శిశు మందిర్ రోడ్డు నిర్వాసితులు

## కాంటా చౌరస్తాలో ఆటో స్టాండ్ కూల్చివేత

బెల్లంపల్లి కాంట చౌరస్తాలో గల ఆటో పాయింట్ వద్ద బయోమెట్రిక్ టాయిలెట్ నిర్మాణం పనుల్లో భాగంగా అక్కడి ఆటో స్టాండ్‌ను మున్సిపల్ అధికారులు జెసిబి సహాయంతో తొలగించారు. ప్రజల సౌకర్యార్థం రూ 10 లక్షల నిధులతో బయోమెట్రిక్ టాయిలెట్ నిర్మిస్తున్నట్లు కమిషనర్ తన్నీరు రమేష్ వెల్లడించారు. ఆటో స్టాండ్ ను కూల్చివేసి బయోమెట్రిక్ టాయిలెట్ నిర్మించడం సరికాదని ఆటో యూనియన్ నాయకులు కట్టా రామ్ కుమార్ ఆందోళనకు దిగారు. పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. బందోబస్తు మధ్య ఆటో స్టాండ్ ను కూల్చివేసి బయోమెట్రిక్ టాయిలెట్ నిర్మాణ పనులను కమిషనర్ తన్నీరు రమేష్ ప్రారంభించారు. దీంతో పట్టణంలోని ఆటో డ్రైవర్లు కాంటా చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఉన్నతాధికారులతో మాట్లాడి ఆటో స్టాండ్ ను ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు వారికి నచ్చజెప్పారు. అదుపులోకి తీసుకున్న ఆటో యూనియన్ నాయకులు కట్టా రామ్ కుమార్‌ను వెంటనే విడుదల చేయాలని ఆటో డ్రైవర్లు డిమాండ్ చేస్తూ రాస్తారోకో చేశారు. దీంతో పోలీసులు ఆటో యూనియన్ నాయకుడు కట్ట రామ్ కుమార్ ను విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో ఆటో డ్రైవర్లు ఆందోళన విరమించారు.

## రహదారి భద్రత మాసోత్సవాలను

# విజయవంతం చేయాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్




**జనోదయ : మంచిర్యాల :**

రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర రోడ్డు రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులతో రోడ్డు భద్రతా మాసోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో రహదారి భద్రత మాసోత్సవాలు – 2026లను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. గత సంవత్సరం నుంచి రహదారి వారోత్సవాలను, రహదారి మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, జనవరి మాసంలో రహదారుల నియమాలు, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆర్.టి.సి., రవాణా శాఖ, విద్యాశాఖ, పోలీస్ శాఖ, జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీల ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. , రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు ట్రాఫిక్ ఉల్లంఘనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రహదారి భద్రత కొరకు, రహదారి భద్రత కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల సమావేశం నిర్వహించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రమాద ప్రాంతాలను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా ప్రమాద సూచికలు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాలలో వేగనిరోధకాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇక జనంలోకి

# పెద్దసార్

**భారీ బహిరంగ సభలు**

**నేటి కేసీఆర్ సమావేశంలో నిర్ణయం**

**కేటీఆర్ కీలక ప్రకటన**

**రేవంత్‌ని ఫుట్‌బాల్ ఆడుకుంటా**

**ఆయనమాదిరి నేను చిల్లర రాజకీయాలు చేయ**

**వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నేను సక్సెస్**

**వచ్చేది బీఆర్ఎస్ సర్కారే**

**రేవంత్ ఒక కాలు కాంగ్రెస్‌లో**

**మరో కాలు బీజేపీలో**

**హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఎవరితో ఫుట్‌బాల్ ఆడుకుంటాడో నాకు తెలియదు.. నేను మాత్రం రేవంత్ రెడ్డిని ఫుట్‌బాల్ ఆడుకుంటానని అన్నారు. రేవంత్ ఇంట్లో ఉన్న మహిళలు, పిల్లలు, మనువడి గురించి మాట్లాడనని తెలిపారు. రేవంత్ రెడ్డి మాదిరి కుటుంబసభ్యుల విషయంలో చిల్లర రాజకీయాలు చేయనని స్పష్టం చేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శనివారం సాయంత్రం మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అన్ని విషయాలపై కేసీఆర్ ఆదివారం దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ మెంబర్ షిప్ మొదలవుతుందని కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి సర్కార్‌కు హనీమూన్ ముగిసిందని.. ఇక కేసీఆర్ ప్రజల్లోకి వస్తారని వెల్లడించారు. కేసీఆర్ బహిరంగ సభలపై ఆదివారం సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై మీడియా అడిగిన ప్రశ్నకు కూడా కేటీఆర్ సమాధానమిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆఫీసులోనే ప్రెస్ మీట్ పెట్టి బీఆర్ఎస్‌లోనే ఉన్నామనడం పెద్ద కామెడీ అని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ 66 శాతం స్థానాల్లో గెలిచినట్లు రేవంత్ రెడ్డి చెబుతున్నది నిజమైతే.. ఫిరాయింపు ఎమ్మెల్యేలు పది మందితో రాజీనామా చేయించి ఉప ఎన్నికకు రావాలని సవాలు విసిరారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నేను ఫెయిల్ కాలేదని కేటీఆర్ తెలిపారు. తాను వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాకనే 32 జిల్లా పరిషత్, 136 మున్సిపాలిటీలను గెలిచామని పేర్కొన్నారు. అదే రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక సొంత పార్లమెంట్ స్థానాన్ని కూడా గెలిపించుకోలేకపోయాడని విమర్శించారు. తాను ఐరెన్ లెగ్ కాదని.. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలు ఐరన్ లెగ్‌లు అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పాలనకు పంచాయతీ ఎన్నికల ఫలితాలే సూచిక అని అన్నారు. పంచాయతీ ఎన్నికల దెబ్బకు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించదని అన్నారు. మొదట మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తారని తెలిపారు. జీహెచ్ఎంసీల్లో మున్సిపాలిటీల విలీనం సక్రమంగా జరగలేదని ఆరోపించారు. గ్రేటర్‌ను మూడు కార్పొరేషన్లు చేయాలన్నది రేవంత్ రెడ్డి ఆలోచన అని తెలిపారు. గ్రేటర్ ఎన్నికలు ఎప్పుడు పెట్టాలనే దానిపై ముఖ్యమంత్రికి స్పష్టత లేదని అన్నారు.2028లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం పక్కా అని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. అఖిలేశ్ యాదవ్ మా పాత దోస్త్ అని కేటీఆర్ తెలిపారు. అఖిలేశ్‌ను కలిస్తే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుకు బాధ ఎందుకు అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని అన్నారు. బీజేపీ ఎంపీ దుబే గృహప్రవేశానికి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు పోయాడో రామచంద్రరావు చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో రేవంత్ రెడ్డి విందులు, వినోదాలు ఎవరి ఇళ్లలో జరుగుతున్నాయో తెలుసని అన్నారు. ఢిల్లీ తుగ్లక్ రోడ్డులో రేవంత్ రెడ్డి ఇల్లు రీమోడల్ చేయించిందే బీజేపీ అని తెలిపారు. బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌కు కాంట్రాక్టులు ఇచ్చిందే రేవంత్ రెడ్డి అని తెలిపారు. రేవంత్ రెడ్డి ఒక కాలు కాం గ్రెస్‌లో.. మరో కాలు బీజేపీలో ఉందనన్నారు. కిషన్ రెడ్డితో మాకు అండర్ స్టాండింగ్ ఉంటే.. కిషన్ రెడ్డి మాకు చేసిం దేంటో చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఐనవోలు జాతరను విజయవంతంగా నిర్వహిద్దాం



**అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చూసుకోవాలి**

**మంత్రి కొండా సురేఖ**

**జనవరి 13 నుండి ప్రారంభమయ్యే ఐనవోలు జాతరపై సమీక్ష**

**జనోదయ, హనుమకొండ, డిసెంబర్ 20:**

ఐనవోలు శ్రీ మల్లికార్జునస్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని, జాతరను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జనవరి 13వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఐనవోలు జాతర ఏర్పాట్లపై వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,ఆలయ కమిటీ ప్రతినిధులతో కలసి సంబంధిత శాఖల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఐనవోలు జాతర నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులు తగినన్ని ఏర్పాటు చేయాలన్నారు. అదనంగా బస్సుల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని జోగులాంబ, కొండగట్టు, కీసర, ఇతర చారిత్రక దేవాలయాలను ప్రభుత్వం అభివృద్ధి చేసేందుకు తగిన ప్రతిపాదనలు తయారు చేస్తుందన్నారు. ఐనవోలు జాతర ఏర్పాట్లను చాలెంజ్‌గా తీసుకొని అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు మాట్లాడుతూ... ఐనవోలు జాతరలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. విఐపి దర్శనం కోసం సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ...జాతరలో మెరుగైన సౌకర్యాలను వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. వివిధ శాఖలు ఏర్పాట్లు పూర్తిచేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. జాతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. సమీక్షా సమావేశం అనంతరం జాతర ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు.సమావేశంలో డీసీపీ అంకిత్ కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్ గౌడ్, కార్యనిర్వాహణాధికారి సుధాకర్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పట్టణ మార్కెట్ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులుగా విజయ్





**జనోదయ, మందమర్రి డిసెంబర్ 20:** పట్టణంలోని మార్కెట్ వ్యాపారస్తుల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి తమ్మిశెట్టి విజయ్ కుమార్ ఎన్నికయ్యారు. శనివారం పట్టణంలోని హనుమాన్ టెంపుల్‌లో నిర్వహించిన వ్యాపార సంఘం ఎన్నికల్లో ఆయన ఘన విజయం సాధించారు. అధ్యక్ష పదవికి విజయ్ కుమార్, మాయ రమేష్‌లు పోటీ పడగా విజయ్ కుమార్ ఎన్నికయ్యారు. మొత్తం 511 ఓట్లు ఉండగా ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పోలింగ్ నిర్వహించగా 482 ఓట్లు పోలయ్యాయి. ఓటింగ్ అనంతరం లెక్కింపు చేపట్టగా విజయ్ కుమార్‌కు 300 ఓట్లు రాగా మాయ రమేష్‌కు 169 ఓట్లు వచ్చాయి. 13 ఓట్లు చెల్లకుండా పోయాయి. అనంతరం ఎన్నికల అధికారులు 131 ఓట్ల మెజారిటీతో విజయ్ కుమార్ విజయం సాధించినట్లు అధికారికంగా ప్రకటించారు.

**మౌలిక వసతుల కల్పనకు కృషి**

పట్టణంలోని మార్కెట్ ఏరియాలో సరుకుల కొనుగోలు కోసం వచ్చే ప్రజల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తానని స్పష్టం చేశారు. దీనిలో భాగంగా మార్కెట్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి చేశానని త్వరలోనే వాటిని ప్రారంభించి ప్రజల ఇబ్బందులు తీరుస్తానన్నారు. అంతే కాకుండా వ్యాపారస్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వ్యాపారుల సంక్షేమానికి కృషి చేస్తానని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో మూడుసార్లు వరుసగా అధ్యక్షులుగా గెలిపించిన పట్టణ వ్యాపారులకు నిరంతరం అండగా ఉంటానన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన విజయ్ కుమార్‌ను తోటి వ్యాపారులు ఘనంగా సన్మానించారు. టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వ్యాపారులు పాల్గొన్నారు.

**ఎన్నికల అధికారులకు ఘన సన్మానం**

మార్కెట్ వ్యాపార సంక్షేమ సంఘం ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన బీరం రవి, కట్ల మోహన్, పిట్టల సుధాకర్, మాయ శ్రీనివాస్, తొటం శ్రీనివాస్‌లను వ్యాపారులు సన్మానించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు కృషి చేశారని అభినందించారు.

# యోగాతో మానసిక ప్రశాంతత






**జనోదయ, సిద్దిపేట, డిసెంబర్20:** వరల్డ్ మెడిటేషన్ డే (డిసెంబర్ 21) సందర్భంగా వ్యాస మహర్షి యోగా సొసైటీ సహకారంతో పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం, సిద్దిపేటలో శనివారం ధ్యాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాలయ ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ, యోగా మరియు ధ్యానం విద్యార్థుల జీవనశైలిలో తప్పనిసరి భాగంగా మారాలని అన్నారు. ధ్యానం ద్వారా ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, మానసిక సమతుల్యత పెరుగుతాయని వివరించారు. ప్రతిరోజూ పాఠశాలలో యోగా తరగతులు నిర్వహిస్తున్నామని, ఇవి విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకురాలు తోట సంధ్య విద్యార్థులకు ధ్యాన సాధన చేయించి, దాని విధానాలను వివరించారు. ఆమె మాట్లాడుతూ, ధ్యానం వలన శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత పెరుగుతుందని తెలిపారు. చదువుకునే సమయంలో, ముఖ్యంగా పరీక్షల ఒత్తిడిని తగ్గించుకోవడంలో ధ్యానం ఎంతో ఉపకరిస్తుందని, ప్రతి విద్యార్థి ప్రతిరోజూ కనీసం 15 నుండి 20 నిమిషాలు యోగా -ధ్యానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ భూమయ్య, సిమ్రాన్, సంధ్య సాయి, వసంత, రింకీ, స్నేహలత పాల్గొన్నారు.

భిన్న సంస్కృతులు ఉన్నా..

# ప్రజల్లో ఐక్యత



**జనోదయ,నంగునూరు, డిసెంబర్ 20:** భారతదేశంలో భిన్న మతాలు, భాషలు విభిన్న సంస్కృతులు ఉన్నప్పటికీ ఐక్యతలో భారతీయులు అంతా ఒక్కటిగానే వుంటారని అక్కెనపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ ప్రధానాచార్యుడు మంద జానయ్య చెప్పారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లిలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో పీఎంశ్రీ ప్రోగ్రాంలో భాగంగా శనివారం ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జానయ్య మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగి ఉంటుందని చెప్పారు. దేశ భక్తిని విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి మెంటార్ గా వ్యవహరించిన సి. హెచ్.రజని మాట్లాడుతూ భారతీయుల ఐక్యత స్ఫూర్తి పలు సందర్భాలలో చూపించారని తెలిపారు. భారత్ ఒక గొప్ప దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు భారత దేశ ఐక్యతను ప్రతిబింబించే పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎ.శ్రీనివాస్, బి.ప్రభాకర్, శ్రీనివాస్, స్వాతి, భానురేఖ పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు లోక రక్షకుడు

**మాతా శిశు హాస్పిటల్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు**

**సూపరిండెంటెంట్ డాక్టర్ కే శ్రీధర్**




**జనోదయం, పెద్దపల్లి డిసెంబర్ 20**

పెద్దపల్లి మాత శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ఏసు క్రీస్తు ముందస్తు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు సర్వ మానవాళి పాప పరిహారం కోసం తనకు తాను తగ్గించుకొని సిలువలో మరణం పొంది మూడు దినముల తర్వాత సజీవుడుగా లేచాడని డాక్టర్ శ్రీధర్ పేర్కొన్నారు. అంతేకాకుండా స్వేచ్ఛ,సమానత్వం,ప్రేమ,కరుణ, దయా,జాలి కలిగి ఉండాలని ఏసుక్రీస్తు తన శిష్యులతో బోధించారని అదేవిధంగా నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించాలని ఏసుక్రీస్తు పేర్కొన్నారని, అంతేకాకుండా క్రిస్మస్ ఒకదేశానికి ప్రాంతానికి,కుల, వర్గాలకు చెందింది కాదని క్రిస్మస్ పండుగ ప్రపంచ దేశాల ప్రజలందరూ చేసుకునే వేడుక అని తెలిపారు. ప్రపంచ దేశాలు సైతం ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకుంటారని డాక్టర్ కే శ్రీధర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ విజయ్ కుమార్, డాక్టర్లు రవీందర్, వినయ్, ప్రవళిక,అనూష రెడ్డి, హెడ్ స్టాఫ్ నర్స్ వాసంతి, భారతి,రుద్రమదేవి, శ్వేత శైలజ, సరస్వతి, స్వప్న,సౌజన్య,శ్రీలక్ష్మి,అనిత, సామంత్ పాల్గొన్నారు.

# కొండగట్టు ఆలయ భూములు అంజన్నకే చెందాలి

**విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర గోశాల సంపర్క్ ప్రముఖ్ రాధాకృష్ణ రెడ్డి**

**జనోదయ, జగిత్యాల ప్రతినిధి, డిసెంబర్ 20**



జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు ఆలయం భూములు ఆంజనేయస్వామికే చెందాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర గోశాల సంపర్క ప్రముఖ్ ఉట్కూరి రాధాకృష్ణ రెడ్డి, జగిత్యాల జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు బోయినిపెల్లి పద్మాకర్‌లు అన్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ రెడ్డి, పద్మాకర్‌లు మాట్లాడుతూ గత కొంత కాలంగా ఫారెస్ట్ అధికారులు దేవాలయ భూములని మార్కింగ్ చేశారని, ఆలయ అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తూ దేవాలయం ఈవో అనుమతి లేకుండా భూములు చుట్టూ మార్కింగ్ చేశారని వాటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.శనివారం యాగండ్ల లక్ష్మీనారాయణ, ముదిగంటి రాజారెడ్డి, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్ లు కొండగట్టు ఆంజనేస్వామి ఆలయం ముందు ఆలయ భూములను రక్షించాలని డిమాండ్ చేస్తూ దీక్ష చేపట్టగా కరీంనగర్ నుండి రాధాకృష్ణ రెడ్డి హాజరయ్యారు. ఆ భూములన్ని దేవాలయానికి చెందాలని, అదేవిధంగా కొండ చుట్టూ గిరి ప్రదర్శన చేసే భక్తులపై కొంతమంది హేళన చేయడం క్షమించరానిదన్నారు.హిందువులను హేళన చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రాధాకృష్ణ రెడ్డి అధికారులను కోరారు.అనుమతి లేకుండా హద్దులు పెట్టినటువంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని ఏవైతే ఫారెస్ట్ అధికారులు మార్కింగ్ చేసిన భూములు దేవాలయాలకు చెందే విధంగా చూడాలన్నారు.అలా చేయకపోతే ఈ దీక్షను రాష్ట్రవ్యాప్తంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి మామిడాల రాములు, జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ సెల్ మంచిర్యాల జిల్లా కోఆర్డినేటర్‌గా శ్యామ్



**జనోదయ, బెల్లంపల్లి, డిసెంబర్ 20 :**

డాక్టర్స్ సెల్ ,మెడికల్ అండ్ హెల్త్ వింగ్ మంచిర్యాల జిల్లా కోఆర్డినేటర్‌గా కొత్తపల్లి రాజ్ కుమార్ (శ్యామ్)ని నియమించినట్లు రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రాజీవ్ శనివారం తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లో కొత్తపల్లి రాజ్ కుమార్ (శ్యామ్) తన నియామక పత్రాన్ని అందుకున్నారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని,టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి .మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వాన్ని బలపరుస్తానని కొత్తపల్లి రాజ్ కుమార్ (శ్యామ్) తెలిపారు. ప్రజా ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

## వేలాల ఉప సర్పంచ్‌గా సుందిల్ల రాజలింగు ఏకగ్రీవం



**జనోదయ,జైపూర్, డిసెంబర్ 20**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం 3 గ్రామపంచాయతీల్లో టేకుమట్ల, మిట్టపెల్లి వేళలా, గ్రామపంచాయతీలలో వాయిదా పడ్డ ఉపసర్పంచ్ ఎన్నికలు తిరిగి శనివారం నిర్వహించారు. టేకుమట్ల ఉప సర్పంచ్ గోనే ప్రవీణ్, వేళలా సుందిల్ల రాజలింగు, మిట్టపల్లి కుమ్మరి రాకేష్ ఉపసర్పంచ్‌లుగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆర్‌ఓలు రాజన్న , శ్యామ్‌సుందర్, యు రాజేందర్, ఎంపీడీఓ జి.సత్య నారాయణ, ఎంపిఓ శ్రీపతి బాపురావు , ఎస్సై శ్రీధర్, పంచాయతి కార్యదర్శిలు ఆర్ శ్రావణి, రాకేష్ ప్రవీణ్‌లు సర్పంచ్‌లు బల్ల వెంకటేష్ , మనోహర్,వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

# పిల్లల సహజ జ్ఞానాన్ని అడ్డుకుంటున్న సెల్ ఫోన్లు

**-సింగరేణి ఏరియా జిఎం రాధాకృష్ణ -**

**జనోదయ మందమర్రి డిసెంబర్ 20:**






చిన్నపిల్లలకు చందమామను చూపిస్తూ అన్నం తినిపించే రోజులు పోయి సెల్ ఫోన్ మామను చూపించి ఏడ్పు మాన్పించే రోజులు వచ్చాయ ని దీంతో చిన్నారుల్లో సహజ్ఞానంను సెల్ ఫోన్లు అడ్డుకుంటున్నాయని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.సింగరేణి ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని ఏరియాలోని కేకే 1 డిస్పెన్సరీలో శనివారం వెల్ బేబీ షోను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సెల్ ఫోన్లు చిన్నారుల సహజ జ్ఞాన తృష్ణను హరిస్తున్నాయాన్నారు. ప్రకృతి పరిశీలన, పరిసరాల పరిచయాలు పసిపిల్లలకు మేలు చేస్తాయన్నారు. తల్లిదండ్రులు ఆ దిశగా ఆలోచన చేయాలని కోరారు. సింగరేణి కార్మికుల పిల్లలంటే గతంలో చెడు అభిప్రాయం ఉండేదని, నేడు దేశ విదేశాల్లో కార్మికుల పిల్లలు మంచి స్థానాల్లో ఉన్నారన్నారు. గుర్తింపు కార్మిక సంఘం బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఏరియా హాస్పిటల్ డీవైసీఎమ్ఓ డాక్టర్ మధు, కేకే 1డిస్పెన్సరీ మెడికల్ సూపరింటెండెంట్ కె. నాగేశ్వర్ రావులు పిల్లల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పిల్లల వైద్యులు శైలజ మాట్లాడుతూ శారీరక ఎదుగుదల మాత్రమే కాకుండా మానసిక ఎదుగుదలకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ పోటీలో 40 మంది పిల్లలు పాల్గొనగా, గెలుపొందిన వారికి నెల 23 వ తేదీన జిఎమ్ కార్యాలయంలో జరిగే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలలో బహుమతులు అందచేస్తున్నట్లు తెలిపారు. వెల్ బేబీ షో పానెల్ డాక్టర్లుగా డాక్టర్ శైలజ (పీడియాట్రిషన్ ),డాక్టర్ శ్రీజలు వ్యవహారించగా, ఈ కార్యక్రమంలో ఏరియా సేవ అధ్యక్షురాలు శ్రీవాణి - రాధాకృష్ణ, డీజిఎమ్ (పర్సనల్) సిహెచ్ అశోక్, సీనియర్ పర్సనల్ అధికారి బొంగోని శంకర్‌లు పాల్గొన్నారు.



# బుగ్గ అడవుల్లోకి మళ్లీ పెద్దపులి

○హడలెత్తిపోతున్న అటవీ గ్రామాలు

○అప్రమత్తం చేస్తున్న అటవీ అధికారులు



అటవీ ప్రాంతంలోకి వెళ్ళవద్దని బుగ్గ గూడెం గ్రామంలో డప్పు చాటింపు చేస్తున్న దృశ్యం



**జనోదయ, బెల్లంపల్లి, డిసెంబర్ 20:** బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలోని బుగ్గ అడవుల్లో మళ్లీ పెద్దపులి అలజడి గుబులు రేపుతోంది. తాజాగా శనివారం బుగ్గ గుట్ట అడవులను ఆనుకొని ఉండే పెద్దమ్మ, గొంతెమ్మ గుండు అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరించడం ఆందోళన రేకెత్తిస్తోంది. బుగ్గ గుట్ట అటవీ ప్రాంతంలో అటవీ అధికారులు పెద్దపులి పాదముద్రలను గుర్తించడంతో బుగ్గ అటవీ ప్రాంతాన్ని పెద్దపులి ఆవాసంగా మార్చుకున్నట్లు స్పష్టమవుతుంది. గత కొంతకాలంగా కాసిపేట, బెల్లంపల్లి బుగ్గ అటవీ ప్రాంతంలో పెద్దపులి కదలికలు ఉన్నట్లు అటవీ అధికారులు స్పష్టం చేస్తున్నారు. కాసిపేట మండలంలోని దేవాపూర్ ప్రాంతంలో ఏడాది కిందట పెద్దపులి సిమెంట్ కంపెనీ కార్మికులకు కనిపించింది. అదే అటవీ ప్రాంతంలో మేకల మందపై దాడి చేసింది. వరిపేట, బుగ్గ గూడెం ప్రాజెక్టు ప్రాంతంలో సంచరిస్తూ కన్నాల (బుగ్గ) అటవీ ప్రాంతంలో ఆవాసం ఏర్పరచుకున్నది. బుగ్గ అడవుల మీదుగా పోలీస్ ఫైరింగ్ రేంజ్, పెద్దన పల్లి, కాసిపేట, దుబ్బగూడం ప్రాంతాల్లో సంచరిస్తూ 12 రోజులపాటు అటవీ సిబ్బందికి, ప్రభావిత గ్రామాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేసింది. బుగ్గ అడవుల నుండి మాదారం అటవీ రేంజ్‌కు వెళ్లిపోయి అక్కడినుండి బెల్లంపల్లి (చర్ల పల్లి), దుగ్నే పల్లి మీదుగా నెన్నల్ అడవుల్లోకి వెళ్లిపోయింది. రెండు నెలలుగా కాసిపేట మండలంలోని ధర్మారావుపేట, వరి పేట, బుగ్గ గూడెం, కరిశల ఘట్టం, బుగ్గ అటవీ ప్రాంతంలో పెద్దపులి కదలికలున్నాయి. కొద్ది రోజుల కిందట వరిపేట ప్రాంతంలోని పత్తి చేలలో పెద్దపులి ఆవుపై దాడి చేసి చంపేసింది. కరిశెలఘట్టం అటవీ ప్రాంతంలో మేతకు వెళ్లిన మేకల మందపై దాడి చేసి ఒక మేకను చంపేసింది. ఇదే సమయంలో చంద్రవెల్లి గ్రామపంచాయతీ పరిధిలోగా ఎలారం, చర్లపల్లి ,దుగ్నే పల్లి ప్రాంతంలో పెద్దపులి సంచరించింది. ఈ ప్రాంతంలో అటవీ అధికారులు పాదముద్రలను గుర్తించారు. కృష్ణపల్లి రేంజ్ పరిధిలో ఆనందపూర్, మెట్పల్లి, జక్కేపల్లి, నాయకం పేట, నాగారం, సూరారం, బయ్యారం, బొమ్మెన ప్రాంతాల్లో కూడా పెద్దపులి హడలెత్తించింది.

**... మళ్లీ బుగ్గలో ప్రత్యక్షం..!**

.......................

గత రెండు నెలలుగా కాసిపేట అడవుల గుండా తిర్యాని మొర్రి గూడ అటవీ ప్రాంతం వరకు పెద్దపులి కదలికలు తరచూ కనిపిస్తూ ఉన్నాయి. కాసిపేట అటవీ ప్రాంతాన్ని అనుకొని ఉన్న బుగ్గ, కరిశెలఘట్టం, పాత, కొత్త వరి పేట ప్రాంతాల్లో సంచరించింది. తాజాగా శనివారం ఉదయం బుగ్గ అటవీ ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న సమ్మక్క గద్దెల వద్ద నుండి పెద్దపులి పెద్దమ్మ, గొంతెమ్మ గుండు ప్రాంతం వైపు వెళ్లడం చూసిన స్థానికులు అటవీ అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలిసిన వెంటనే డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్, సెక్షన్ ఆఫీసర్ సత్యనారాయణ, బీట్ ఆఫీసర్లు యుగేందర్, కుమార్‌లు బుగ్గ గూడెం అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరించిన ప్రదేశాన్ని పరిశీలించారు. పాదముద్రలను గుర్తించి సమీప బుగ్గ గూడెం, నాయకుని గూడెం, లంబాడి తండా, కిష్టంపేట, మాదారం గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డప్పు చాటింపు వేయించారు. బుగ్గ సమ్మక్క గద్దల వద్ద నుండి గొంతెమ్మ గుండు అటవీ ప్రాంతం వరకు పెద్దపులి కదలికలపై అటవీ సిబ్బంది గాలించారు. జూన్ నెల నుండి ఇప్పటివరకు పెద్దపులి కాసిపేట, బుగ్గ అటవీ ప్రాంతంలోనే సంచరించినట్లు అటవీ సిబ్బంది చెబుతున్నారు. బుగ్గ గూడెం అడవుల గుండా పెద్దపులి తిర్యాణి మండలంలోని మొర్రిగూడ అటవీ ప్రాంతంలోకి వెళ్ళిపోయినట్లు తెలుస్తుందన్నారు. అటవీ గ్రామాల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా అటవీ ప్రాంతాలకు వెళ్ళవద్దని సూచిస్తున్నారు. పశువుల కాపరులు పశువులను ఇంటి వద్దే కట్టేసుకోవాలని, వంట చెరుకు కోసం అడవిలోకి వెళ్లొద్దని హెచ్చరిస్తున్నారు. ఏది ఏమైనా పెద్దపులి సంచారం మళ్లీ అటవీ ప్రాంతాల్లో అలజడి సృష్టిస్తోంది.



బుగ్గ గూడెం అటవీ ప్రాంతంలో గుర్తించిన పెద్దపులి పాదముద్రలు

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

**జనోదయ , గోదావరిఖని**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి గోదావరిఖని స్థానిక 30వ డివిజన్ మల్లికార్జున్ నగర్‌లో ఇటీవల షార్ట్ సర్క్యూట్‌తో జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన కొట్టం సుజాత– రాజేష్ దంపతులకు శనివారం రూ. 10 వేల ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నెలకంటి రాము అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "అగ్ని ప్రమాదంలో ఇల్లు, సామాన్లు కోల్పోయిన కుటుంబాల బాధ మన అందరిదని, ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజల పక్కన నిలబడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎల్లప్పుడూ ప్రజల కష్టాలను దగ్గరుండి చూసే ప్రజానాయకులని అన్నారు. ఆయన ఆదేశాల మేరకే బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందజేశానని పేర్కొన్నారు. ఈ సహాయం తాత్కాలికమే అయినప్పటికీ, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా అన్ని విధాలా ఆదుకునే బాధ్యతను తాము తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. అగ్ని ప్రమాదంలో నష్టపోయిన కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన నష్టపరిహారం, ఇతర సంక్షేమ పథకాలు అందేలా అధి కారులతో మాట్లాడి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రజల కష్టాల్లో పక్కన నిలబడే నాయకత్వమే నిజమైన రాజకీయమని, మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపించడమే కాంగ్రెస్ పార్టీ విధానమని తెలిపారు. మల్లి కార్జున్‌నగర్ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటామని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కా కుండా అవసరమైన చర్యలు తీసు కునేలా అధికార యంత్రాంగంపై ఒత్తిడి తీసుకొస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 30వ డివిజన్ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు,విశ్వ బ్రహ్మణ సంఘం అధ్యక్షుడు నారాయణ,మహిళా అధ్యక్షురాలు కవ్వంపెల్లి కనకలక్ష్మి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాంకి, యూత్ అధ్యక్షులు బొంత వెంకటేష్,నాయకులు దాసరి దుర్గా, మిరిమిడి రాకేష్, గొల్ల రాజన్న, నూకల అభిషేక్, ఎరుకల సునీల్, దేవరకొండ నరసింహా చారి, పాడేటి రాములు, పాండురంగారావు, తోటపల్లి పుల్లయ్య, చీకట్ల కనకయ్య, బ్రహ్మం, మల్లికార్జున్ నగర్ ప్రజలు పాల్గొన్నారు.

## వ్యాదులపై జిడికే -11వ గనిలో అవగాహన



**జనోదయ, గోదావరిఖని**

సింగరేణి అర్జీ–1 ఏరియా జనరల్ మనేజర్ డి.లలిత్ కుమార్ అదేశాల మేరకు ఏరియా ఆసుపత్రి వైద్య ఆరోగ్య విభాగం, ఎసియంవో డాక్టర్ అంబికా ఆధ్వర్యంలో శుక్రవారం జిడికే 11వ ఇంక్లైన్ గని లో గుండె జబ్బులు, మధుమేహం, బీపీ జబ్బుల వ్యాదుల లక్షణాలు, దుష్ప్రభావాలు నివారణ చర్యల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సింగరేణి ఏరియా హాస్పిటల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ ఉద్యోగులకు గుండెజబ్బులు, మధుమేహం బీపీ జబ్బుల వ్యాదుల యొక్క లక్షణాల గురించి తీసుకోవాల్సిన జాగర్తల గురించి తెలియజేస్తూ తల నొప్పి, కళ్ళు తిరిగినట్లు అవ్వడం, మేడనొప్పులు, గుండె గుండె జబ్బులు వచ్చినప్పుడు చెమటలు పట్టడం కళ్ళు తిప్పినట్టవ్వడం అలసటగా అనిపించడం గుండె అదికంగా కొట్టుకోవడం, ఎడమ చేయి లాగడం చాతిలో నొప్పి రావడం వంటి లక్షణాలు కనిపించునని తెలిపారు. ఇలాంటి వ్యక్తిని నడవనీయకుండా ప్రథమ చికిత్స చేసి స్ట్రెచర్ ద్వారా హాస్పిటల్ పంపించాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిడికే 11 గని ఏజెంట్ చిలక శ్రీనివాస్, మేనేజర్ బంగారం మాల్లేశం, సేఫ్టీ ఆఫీసర్, యం. మల్లేష్, ఎఐటియుసి ఫిట్ సెక్రెటరీ నాయిని శంకర్, జియం కమిటి మెంబర్ రాజు, వెల్ఫేర్ ఆఫీసర్ జి.రవీందర్ కార్మికులు పాలొన్నారు.

Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208. RNI No - APTEL/2022/81596 .. Cell No - 8074124190 ..... Printed At SUNDAY PRINTING PRESS,Rangareddy, Hyderabad - 500072 ..Cell No - 7386045673

# ఉపాధి హామీ పథకంపై బుల్డోజర్..

## సోనియాగాంధీ ఫైర్

**న్యూఢిల్లీ:** ఉపాధి హామీ పథకమైన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ తీవ్ర ఆక్షేపణ తెలిపారు. ఉపాధి హామీ పథకంపై బుల్డోజర్ నడిపారని ఆరోపించారు. ఎంజీఎన్ఆర్ఈజీఏ స్థానే కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ జీవికా మిషన్ (గ్రామీణ్) (వీబీ-జి రామ్ జి)బిల్లుకు ఇటీవల పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించింది.దీనిపై సోనియాగాంధీ తొలిసారి స్పందించారు. మహాత్మాగాంధీ పేరును ఉద్దేశపూర్వకంగానే కేంద్రం తొలగించిందని, ఉపాధి హామీ పథకం రూపురేఖలను కుట్రపూరితకంగా మార్చేసిందని తప్పుపట్టారు. ఎలాంటి సంప్రదింపులు లేకుండా, భాగస్వాములతో సంప్రదింపులు జరపకుండా, విపక్షాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం ఈ మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. ఈ మేరకు ఒక వీడియోను విడుదల చేశారు.'20 ఏళ్ల క్రితం మన్మోహన్ ప్రధానిగా ఉన్నప్పుడు ఎంజీఎన్ఆర్ఈజీఏను పార్లమెంటులో ఏకాభిప్రాయంతో ఆమోదించాం. ఈ పథకంతో పేదల ఉపాధికి చట్టపరమైన హక్కు కలిగింది. తద్వారా గ్రామీణ పంచాయతీలు బలపడడానికి దోహదపడింది. ఎంజీఎన్ఆర్ఈజీఏతో మహాత్మాగాంధీ కలస సాకారానికి పటిష్టమైన అడుగు వేశాం' అని సోనియాగాంధీ చెప్పారు.దేశంలోని కోట్లాది మంది రైతులు, కార్మికులు, భూమిల్లేని వారి ప్రయోజనాలపై మోదీ ప్రభుత్వం దాడి జరిపిందని, గత 11 ఏళ్లుగా గ్రామీణ పేదల ప్రయోజనాలను కేంద్రం నిర్లక్ష్యం చేసిందని సోనియాగాంధీ విమర్శించారు. ఎంజీఎన్ఆర్ఈజీఏతో ఉపాధి వలసలకు కళ్లెం పడిందని, ఉపాధికి చట్టపరమైన హక్కు లభించిందని, గ్రామ పంచాయతీలు సాధికారత సాధించాయని చెప్పారు. అయితే ఎంజీఎన్ఆర్ఈజీఏపై ప్రభుత్వం ఇటీవల బుల్డోజర్ నడిపిందని, మహాత్మాగాంధీ పేరును తొలగించడమే కాకుండా హామీ పథకం రూపురేఖలనే మార్చేసిందని తప్పుపట్టారు. ఎవరినీ సంప్రదించకుండా, చర్చలు లేకుండా, విపక్షాలను ఖాతరు చేయకుండా కుట్రపూరితంగా ఈ మార్పులు చేసిందని అన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నల్లచట్టానికి వ్యతిరేకంగా పోరాడేందుకు దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని సోనియాగాంధీ తెలిపారు. ఎంజీఎన్ఆర్ఈజీఏను తేవడం, అమలు చేయడంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించదని, అయితే ఇది ఎన్నడూ పార్టీ అంశంగా తీసుకోలేదని, జాతీయ, ప్రజా ప్రయోజనాలతో సంబంధం కలిగిన స్కీమ్‌గానే తాము భావించామని చెప్పారు. ఈ చట్టాన్ని బలహీనపరచడం ద్వారా మోదీ లక్షలాది మంది రైతులు, కార్మికులు, గ్రామీణ రంగంలో భూమిల్లేని పేదల ప్రయోజనాలపై దాడి జరిపారని అన్నారు. ఈ దాడిని ప్రతిఘటించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. 20 ఏళ్ల క్రితం తాను కూడా పేదప్రజానీకం ఉపాధి హక్కుల కోసం పోరాడానని, ఇవాళ తిరిగి కేంద్రం తెచ్చిన నల్ల చట్టానికి వ్యతిరేకంగా పోరాడేందుకు కట్టుబడి ఉన్నానని చెప్పారు. తనతో పాటు లక్షలాది మంది కార్యకర్తలు ఇందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల చివరిరోజున 'వీబీ-జీ రామ్ జీ' బిల్లును ఉభయసభల్లో ఆమోదించారు. ఆరోజు సాయంత్రం లోక్‌సభ ఆమోదించిన కొన్ని గంటల్లోనే ఎగువసభ అర్ధరాత్రి సమయంలో మూజువాణి ఓటుతో బిల్లును ఆమోదించింది. తగినంత సమయం ఇవ్వకుండా గా బిల్లుకు ఆమోదం తెలపడంపై విపక్షాలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశాయి. మొత్తంగా లోక్‌సభలో 8 గంటల సేపు, రాజ్యసభలో 5 గంటల సేపు చర్చ జరిగింది. జేపీసీ వేయాలన్న డిమాండ్‌ను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తిరస్కరించారు. మహాత్మాగాంధీని అవమానించి, పని హక్కును అణిచివేసిన ప్రభుత్వ నిరంకుశత్వంపై పోరాడతామని మల్లికార్జున్ ఖర్గే ప్రకటించారు.



# కొండగట్టు భక్తుల సౌకర్యానికి టిటిడి కీలక నిర్ణయం

**రూ.35.19 కోట్లతో 96 గదుల సత్ర నిర్మాణానికి ఆమోదం**

**హైందవ ధర్మం ప్రాంతీయతలకు అతీతం**

**ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

**జనోదయ- చొప్పదండి :**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించే భక్తుల సౌకర్యార్థం టిటిడి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైంది అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు.కొండగట్టులో దీక్ష విరమించి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని, 96 గదుల సత్రాన్ని రూ. 35. 19 కోట్ల వ్యయంతో నిర్మించేందుకు టిటిడి బోర్డు ఆమోదం తెలపడం అభినందనీయమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.ఇటీవల కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న సందర్భంగా అక్కడి భక్తులు, ఆలయ నిర్వాహకులు వ్యక్తం చేసిన అవసరాన్ని తాను గమనించినట్లు తెలిపారు. దీక్ష విరమణ చేసిన భక్తులకు తగిన వసతి సదుపాయాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయన్న విషయాన్ని టిటిడి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.



దానికి అనుగుణంగా పాలకమండలి సానుకూలంగా స్పందించి నిర్ణయం తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు,పాలకమండలి సభ్యులు, అధికారులు,ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనిల్ కుమార్ సింహాల్,అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరి,జాయింట్ ఈఓ వీరబ్రహ్మం సహా ఈ ప్రక్రియలో భాగమైన ప్రతి ఒక్కరికీ పవన్ కల్యాణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సత్ర నిర్మాణంతో తెలంగాణలోని భక్తులు దీక్ష విరమణ అనంతరం తిరుమల శ్రీవారి దర్శనాన్ని మరింత సౌకర్యంగా చేసుకోవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## కొడిమ్యాల్‌లో అగ్నిప్రమాదం

**యువకుల సాహసోపేత చర్యలతో తప్పిన పెను ప్రమాదం**





**జనోదయ - చొప్పదండి :** జగిత్యాల జిల్లా, చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని కొడిమ్యాల్ మండల కేంద్రంలో శుక్రవారం ప్రమాదవశాత్తూ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. స్థానికంగా సముద్రాల సత్తయ్య నివాసంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర కలకలం నెలకొంది.ఘటనను గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై సహాయక చర్యలు ప్రారంభించారు. సమాచారం అందగానే కళ్యాణ్, రిజ్వాన్, సుల్తాన్, బన్నీ, అజయ్ అనే యువకులు ధైర్యంగా ముందుకు వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. వారి వేగవంతమైన స్పందన వల్ల ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు సురక్షితంగా బయటపడగలిగారు.యువకుల సమయోచిత చర్యల కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా పెను ప్రమాదం తప్పింది. వారి సాహసం, సేవాభావాన్ని స్థానిక ప్రజలు హర్షాతిరేకాలతో ప్రశంసించారు. ఇటువంటి మానవతా చర్యలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## గర్భవతులకు వైద్య సేవలు అందించడంలో ముందుండాలి

**మాతా శిశు సంరక్షణ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సుధీర్**

**బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన ప్రత్యేక వైద్యుల బృందం**

**జనోదయ, బెల్లంపల్లి, డిసెంబర్ 20:** గర్భవతులకు ప్రభుత్వ వైద్య సేవలను అందించడంలో వైద్య సిబ్బంది ముందుండాలని తెలంగాణ రాష్ట్ర మాతా శిశు సంరక్షణ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సుధీర్ వైద్యులకు, సిబ్బందికి సూచించారు. శనివారం బెల్లంపల్లి పట్టణంలోని వంద పడకల ప్రభుత్వ ఏరియా దవాఖానాను ఆయన జాతీయ ఆరోగ్య మిషన్ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ల బృందం సభ్యులు డాక్టర్ పద్మజ, డాక్టర్ శిల్పారెడ్డి డాక్టర్ విక్రమ్, డాక్టర్ మనోజ్ , డాక్టర్ నాగవేణి, డాక్టర్ శ్రీధర్ లతో కలిసి సందర్శించారు. జిల్లాలో మాతా శిశుసంరక్షణ కార్యక్రమాల పర్యవేక్షణలో భాగంగా బెల్లంపల్లి ఏరియా దవాఖానను తనిఖీ చేశారు. ప్రధానంగా గర్భవతులకు , శిశు సంరక్షణపై అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. దవాఖానాలో నమోదైన గర్భవతుల వివరాలతో పాటు సాధారణ ప్రసవాలు, సిజేరియన్ లపై ఆడిట్ చేశారు. మహిళలు ఎక్కడి ప్రాంతం వారైనా ఆసుపత్రిలో కేసులను నమో దు చేసుకోవాలని, ఇలాంటి పొరపాట్లకు తావియ్యవద్దని, మాతృ, శిశు





మరణాలను తగ్గించే కార్యక్రమంలో భాగంగా అన్ని స్పెషాలిటీ వైద్యులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అంతకు ముందు ఈ ప్రత్యేక వైద్య బృందం మంచిర్యాల జిల్లాలోని కాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించింది. బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా దవాఖానాలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎస్.అనిత, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, వైద్యులు డాక్టర్ వేదవ్యాస్, డాక్టర్ భీష్మ, డాక్టర్ ప్రసాద్,డాక్టర్ అరుణ, డాక్టర్ సుధాకర్ నాయక్,డాక్టర్ రవి,డాక్టర్ దివ్య పాల్గొన్నారు.

# అధికారుల తీరుతో దెబ్బతింటున్న సింగరేణి కీర్తి ప్రతిష్టలు

**ఎఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**

**జనోదయ, మందమర్రి డిసెంబర్ 20:** సింగరేణిలో కొంతమంది అధికారుల తీరుతో సింగరేణి సంస్థ కీర్తి ప్రతిష్టలు దెబ్బతింటున్నాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రిటైర్డ్ కార్మికులకు లాభాల వాటా, పిఎల్ఆర్ బోనస్ ఇవ్వటానికి క్వాటర్ ఖాళీ చేయాలనే నిబంధన లేనప్పటికీ, అధికారుల అత్యుత్సాహంతో రిటైర్డ్ అయిన కార్మికులు క్వాటర్ ఖాళీ చేస్తేనే లాభాల వాటా, దీపావళి బోనస్ చెల్లిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని, అధికారుల చర్యను అయిన తీవ్రంగా వ్యతిరేకించారు. సింగరేణి సంస్థ నిధులు ప్రభుత్వానికి కోట్లల్లో ఇస్తున్నారని, విద్యుత్ సంస్థల నుండి సింగరేణి సంస్థకు రావాల్సిన 40 వేల కోట్లకు పైగా బకాయిలను రాబట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. సింగరేణికి సంబంధం లేని జిల్లాలో సంస్థ నిధులు కోట్లల్లో ఖర్చు పెడుతున్నారని విమర్శించారు. సింగరేణిలో సంప్రదాయంగా వస్తున్న సింగరేణి అవతరణ దినోత్సవ వేడుకలను కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఘనంగా జరుపుకునే వారని ఆయన గుర్తు చేశారు. వేడుకల నిర్వహణలో సింగరేణి సంస్థలో డబ్బులు లేవనే కారణంతో ఏరియాల జిఎం కార్యాలయంలలో మాత్రమే సింగరేణి అవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని నిర్ణయించడం సిగ్గు చేటన్నారు. కొంతమంది అధికారులు కావాలని తక్కువ బడ్జెట్ కేటాయించి కార్మికుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తూ, సంస్థ భవిష్యత్తును నిర్వీర్యం చేయడానికి పూనుకున్నారని, దీనికి భవిష్యత్తులో అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని



ఆయన హెచ్చరించారు.